# తీర్మానము

భారత ప్రభుత్వం 2016-17 సంవత్సరము నుండి అమలు చేయుచున్న ప్రధానమంత్రి ఆవాస్ యోజనగ్రామీణ గృహ నిర్మాణ పథకములో రాష్ట్రములకు గృహాల కేటాయింపును సామాజిక ఆర్థిక, కులగణన -2011 సర్వేను ప్రామాణికంగా తీసుకొని నిధులు కేటాయింపు చేయుచున్నది. సదరు సర్వే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సక్రమముగా జరపనందున, గృహములకు అర్హులైన లబ్దిదారులును 5.83 లక్షలుగా మాత్రమే లెక్కించినందున, భారత ప్రభుత్వము 2016-17 మరియు 2017-18 సంవత్సరములకు 1,20,943 గృహములు మాత్రమే కేటాయించినది. దీని వలన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని అర్హులైన పేద కుటుంబాలు నష్టపోతున్నవి.

రాష్ట్ర ప్రభుత్వము 2016 సంవత్సరములో ఆధునిక సాంకేతికతను ఉపయోగించి 'ప్రజాసాధికార సర్వే ' జరిపి ప్రతి ఇంటిని సందర్శించిన తరువాత 31.53 లక్షల పేద కుటుంబాలు గ్రామీణ ప్రాంతాల్లో పక్కా గృహాలు లేని వారిగా ప్రాధమికంగా లెక్కించడమైనది. తదుపరి సదరు సమాచారాన్ని గ్రామ సభలు నిర్వహించి, భారత ప్రభుత్వము నిర్దేశించిన మార్గదర్శకముల అనుసరించి 20.99 లక్షల కుటుంబాలను అర్హులుగా ధృవీకరించడమైనది. సదరు సమాచారాన్ని భారత ప్రనుత్వము యొక్క గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ యొక్క వెబ్సైట్ 'ఆవాస్ సాఫ్ట్' నందు పొందుపరచడమైనది. మరియు భారత ప్రభుత్వాన్ని 20.99 లక్షల గృహాలను ప్రధానమంత్రి ఆవాస్ యోజన - గ్రామీణ్ పథకం క్రింద మంజూరు చేయవలసినదిగా కోరుతూ గౌరవ ప్రధానమంత్రి గారికి లేఖ వ్రాయడం జరిగింది.

ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ గృహ నిర్మాణ పథకం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు చేసిన కేటాయింపులలో జరిగిన అన్యాయమును సరిచేయుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అర్హులుగా గుర్తించి వివరాలు పంపిన 20.99 లక్షల గ్రామీణ పేద కుటుంబాలకు గృహాములు మంజూరు చేయవలసినదిగా భారత ప్రభుత్వాన్ని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానించడమైనది.